బాధిత కుటుంబాలకు నామా పరామర్శ

అన్నపురెడ్డిపల్లి: నివాళి అర్పిస్తున్న నామా

అన్నపురెడ్డిపల్లి, మే 3: మండలంలోని బాధిత కుటుంబాలను ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. మర్రిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు వీరబోయిన వెంకటేశ్వర్లు తండ్రి ఉద్దండు, బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పలగాని పుల్లయ్య మనుమడు ఉదయ్ కిరణ్ ఇటీవల మృతి చెందారు. ఈ రెండు కుటుంబాలను నామా నాగేశ్వరరావు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు సున్నం నాగమణి, వగ్గెల పూజిత, భారత రాంబాబు, కొత్తూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నామాను సన్మానించిన వనమా

పాల్వంచ, మే 3: మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును పాత పాల్వంచలోని ఆయన నివాసంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నామాను వనమా స్వాగతించి సన్మానించారు. నాయకులు కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరాం మూర్తి, కాంపెల్లి కనకేష్ పటేల్, చందూనాయక్, నవభారత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

అధికారులతో మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ

కొత్తగూడెం సింగరేణి, మే 3: ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని సింగరేణి సింగరేణి ఏరియాల జీఎంలను సీఎండీ బలరాం ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాక్‌లో పనిచేసేందుకు సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా పంపాలని ఆదేశించారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులు భూగర్భ గనుల్లో పనిచేసేలా పోస్టింగ్ ఇవ్వాలన్నారు. డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎల్‌వీ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జీఎంలు మనోహర్, మోహన్‌చంద్ర పరిగెన్, రాజశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, మే 3: మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో 105 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. పేద తల్లిదండ్రులు ఆడబిడ్డకు పెళ్లి చేయాలంటే ఇబ్బందులు పడుతున్న తరుణంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థికసాయం భరోసా ఇస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, మణుగూరు ఏడీఏ తాతారావు, ఎంపీడీవో జమలారెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.'

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

మణుగూరు టౌన్, మే 3: సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ సోమవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్‌రావు నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి వైద్య విభాగం, సింగరేణి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే విఠల్‌రావు నగర్‌లో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

ఉద్యోగ అవకాశం

* ఇండియాలో అత్యంత నమ్మకం మరియు విశ్వసనీయత గల ఇన్సూరెన్స్ కంపెనీలో (Life / Health / Vehicle). Team Leaders కొరకు చూస్తున్నాము (ఇన్సూరెన్స్ ఎక్స్‌పీరియన్స్ ఉన్నవారికి 25 వేలు శాలరీ + 8 రకాల ఇన్సెంటివ్). అర్హత : 10th పాస్ అయినా స్త్రీ / పురుషులు 30 నుంచి 70 సంవత్సరాల గలవారు. హౌస్‌వైఫ్ / రిటైర్ & సెల్ఫ్ ఎంప్లాయిస్ / చార్టెడ్ అకౌంటెంట్ / ఆడిటర్ / రియల్‌ఎస్టేట్, పోస్టల్ & చిట్‌ఫండ్ ఏజెంట్స్ / ప్రైవేట్ ఎంప్లాయిస్, RMP / ఆడిట్, టాక్స్ కన్సల్టెంట్. ఇలా High & Second Income కొరకు చూస్తున్నవారు కాల్ చేయగలరు. 9550951761 & 7780662996
KMM -

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

FINANCIAL SERVICES

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491- All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

భవిష్యత్ తరాల కోసం ఇంకుడు గుంతలు

పలుగు, పార పట్టి ఇంకుడు గుంత తవ్విన కలెక్టర్ జితేశ్ వి పాటిల్

పలుగు పట్టి ఇంకుడు గుంత తవ్వుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

బూర్గంపహాడ్, మే 3: వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు, భవిష్యత్ తరాల కోసం ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బూర్గంపహాడ్ మండలంలో శనివారం పర్యటించిన కలెక్టర్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో పలుగు, పార పట్టి ఇంకుడు గుంతను తవ్వగా.. అదనపు కలెక్టర్ విద్యాచందన, అధికారులు తట్టలో మట్టిని ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలల ఆవరణల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇప్పుడు తవ్వుకుంటే వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డార్మెటరీ హాల్, రెండు తరగతి గదుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీపీవో సంజీవరావును ఆదేశించారు. పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రిన్సిపాల్ జ్యోతిని కలెక్టర్ అభినందించారు. అలాగే మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీ, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం హైస్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి.. ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించారు. మే నెలాఖరు నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈవో యదుసింహరాజు, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఐకేపీ ఏపీఎం నాగార్జున, వివిధ శాఖల అధికారులు, హెచ్ ఎంలు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు సమ్మర్ క్యాంప్

కొత్తగూడెం అర్బన్, మే 3: కేజీబీవీ విద్యార్థినులకు ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు భద్రాచలంలో సమ్మర్ క్యాంప్ జరగనుంది. దీని ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ క్యాంపులో మ్యూజిక్, పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, స్పోర్ట్స్, కంప్యూటర్ స్కిల్స్, పైన్ ఆర్ట్స్, స్పీడ్ మాథ్స్ తదితర అంశాల్లో రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఉంటుందని చెప్పారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జండర్ అండ్ ఈక్విటీ కో-ఆర్డినేటర్ అన్నామణి, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ సతీష్‌కుమార్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సైదులు పాల్గొన్నారు.

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మే 3 : ఆపరేషన్ 'కగార్'లో స్వల్ప విరామం తర్వాత భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు మృతి చెందాడు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గరియాబంద్ జిల్లా జుగాడ్ పోలీస్‌స్టేషన్ పరిధి మోటీపాని గ్రామ సమీప అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు యాంటీ నక్సల్స్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులు చేపట్టారు. దీంతో మావోయిస్టు పార్టీకి చెందిన మోస్ట్ వాంటెడ్, డివిజన్ కమిటీ మెంబర్ ఐతు అలియాస్ యోగేష్ కోర్సా మృతి చెందినట్లు పోలీస్ అధికారులు భావిస్తున్నారు. యోగేష్‌పై రూ.8 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి మావోయిస్టు మృత దేహంతోపాటు వారికి చెందిన ఆయుధ, వస్తు, సామగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. కర్రెగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్ 'కగార్'లో భాగంగా వారం రోజుల క్రితం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు సహా ఆరుగురు మృతిచెందిన విషయం విదితమే. మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేతలే టార్గెట్‌గా ఆపరేషన్ 'కగార్' మరింత ముందుకు దూసుకుపోతున్నట్లు తెలుస్తోంది.

'ఇందిరమ్మ' ఇక్కట్లు..!

ఇండ్ల లబ్ధిదారుల జాబితా ప్రకటించని అధికారులు
నిలదీస్తున్న, అడ్డుకుంటున్న దరఖాస్తుదారులు
ఏం చెప్పాలో, ఏం చేయాలో తెలియక అధికారులకు అవస్థలు

నారాయణపురం గ్రామస్తులు అడ్డుకోవడంతో తిరిగి వెళుతున్న అధికారులు

అశ్వారావుపేట, మే 3: మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అధికారులకు తలనొప్పిగా మారింది. తమకు ఇల్లు వస్తుందో రాదోనని దరఖాస్తుదారులు అయోమయంతో ఉన్నారు. ఇలా, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ.. అటు అధికారులను, ఇటు దరఖాస్తుదారులను ఇక్కట్లపాలు చేస్తున్నది. వాస్తవానికి, లబ్ధిదారుల తుది జాబితాలను రెండు రోజుల కిందటే పంచాయతీలవారీగా అధికారులు ప్రదర్శించాల్సి ఉంది. కొన్నిచోట్ల గ్రామసభలు నిర్వహించి, ప్రతిపాదిత జాబితాలను ప్రకటించారు. ఇందులోని పేర్లపై దరఖాస్తుదారుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. అర్హులను కాదని, అనర్హులకు ఇండ్లు ఎలా కెటాయిస్తారంటూ అధికారులను దరఖాస్తుదారుల నిలదీశారు, అడ్డుకున్నారు. మరోసారి సర్వే చేసిన తర్వాత జాబితా ప్రకటిస్తామని అధికారులు చెప్పి తప్పించుకున్నారు. తుది జాబితాలను శనివారం వరకూ ప్రకటించలేదు-ప్రదర్శించలేదు. మండలంలోని అశ్వారావుపేట మున్సిపాలిటీ, మోడల్ విలేజ్ సహా 26 పంచాయితీలకు ప్రభుత్వం 862 ఇండ్లు మంజూరు చేసింది. ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా అధికారులు 812 మందితో జాబితాలను సిద్ధం చేసుకుని పరిశీలించారు. ఈ జాబితా తయారీలో ఏమాత్రం సంబంధం లేని పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు దరఖాస్తుదారుల నుంచి శాపనార్థాలు తప్పడం లేదు. తుది జాబితా తయారీపై ఇన్‌చార్జ్ ఎంపీడీవోను 'నమస్తే' వివరణ కోరింది. ''ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన పూర్తికాలేదు. కొంత పెండింగ్‌లో ఉంది. కొన్ని పంచాయతీల్లో జాబితాలను సిద్ధం చేశాం. అన్నీ సిద్ధమయ్యాక ప్రదర్శిస్తాం'' అని చెప్పారు.

బుడుగుల గ్రామంలో ఫీవర్ సర్వే

ఫీవర్ సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మణుగూరు టౌన్, మే 3: మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆదివాసీ గ్రామమైన బుడుగుల, ఖమ్మంతోగు గ్రామంలో అసైంప్టమాటిక్ ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యులు హెల్త్ క్యాంపు నిర్వహించారు. శిబిరానికి హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పెద్దలకు వివిధ రుగ్మతలకు సంబంధించి మందులు పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యులు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బ బారిని పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ వీరస్వామి, హెచ్‌వీ అనసూర్య, హెచ్ఏ రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియా భారతి, రవి, ఆశాలు పాల్గొన్నారు.

దివ్యాంగుడిపై పిచ్చికుక్క దాడి

పినపాక, మే 3: దివ్యాంగుడిపై పిచ్చికుక్క దాడి చేసిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాటిగూడెం గ్రామానికి చెందిన గాంధర్ల నర్సయ్య దివ్యాంగుడు. మధ్యాహ్నం ఇంట్లో పడుకుని ఉండగా పిచ్చికుక్క ఒకసారిగా ఇంట్లోకి ప్రవేశించి దాడి చేసింది. ఈ దాడిలో నర్సయ్యకు ముఖం, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని 108 సహాయంతో మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పశువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలి

పాల్వంచ రూరల్, మే 3: పశువుల అక్రమ రవాణాను అధికారులు అడ్డుకోవాలని తహసీల్దార్ వివేక్ కోరారు. వారితో ఆయన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమయ్యారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టడంలో గ్రామ, మండల స్థాయి అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఎస్సై సురేష్, వెటర్నరీ డాక్టర్ రమేష్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో సుధాలక్ష్మి, ఎంపీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేయాలని వినతి

లక్ష్మీదేవిపల్లి, మే 3: ఏజెన్సీలోని దళితులకు అన్ని విషయాల్లో ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి మండల నాయకులు శనివారం తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. బొమ్మెర శ్రీనివాస్ (వ్యవస్థాపక అధ్యక్షుడు), కాకెల్లి సైమన్, దారా శ్రీనివాసరావు, చదలవాడ సూరి, కండే రాములు, నరాట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎండలు తీవ్రం.. అప్రమత్తత అవసరం

భద్రాద్రి కొత్తగూడెం, మే 3 (నమస్తే తెలంగాణ): ఎండ తీవ్రత పెరిగినందున వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో కోరారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఇండ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామాన్లు

కొత్తగూడెం టౌన్, మే 3: సుజాతనగర్ మండలం పాత అంజనాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి వంట పాత్రలను, రెండు స్టీల్ బిందెలను హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న బోడపాటి శైలజ, బ్రహ్మం దంపతులు శనివారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్(విద్యానగర్) బాధ్యుల ద్వారా అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగార్జున, రైతు సంఘం మాజీ అధ్యక్షుడు భాగం మోహన్‌రావు, అంగన్‌వాడీ టీచర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో రైతు సంఘం జిల్లా మహాసభలు

దమ్మపేట, మే 3: అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభలను దమ్మపేటలో ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తెలిపారు. ఆయన శనివారం సీపీఐ(ఎంఎల్) స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ మహాసభలను రైతులంతా జయప్రదం చేయాలని కోరారు. నాయకులు కెచ్చల రంగారెడ్డి, రవి, బుర్ర వెంకన్న, కల్లూరి కిషోర్, అమర్లపుడి రాము, ముద్దా భిక్షం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పర్ణశాల, మే 3: మండల పరిధిలోని ఆంధ్రకేసరి నగర్ గ్రామానికి చెందిన గుర్రం రాము (44) శనివారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాము కూలీ పని చేసుకుంటూ జీవించేవాడు. కొంతకాలంగా రాము మద్యానికి బానిసై పనికి వెళ్లగా వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడు. మద్యం కోసం డబ్బులు కావాలని రోజూ భార్యతో గొడవపడేవాడు. శుక్రవారం మధ్యాహ్నం డబ్బులు కావాలని భార్యతో గొడవ పడ్డాడు. ఆమె తన వద్ద డబ్బులు లేవని చెప్పినా వినకుండా ఆమెను కొట్టి డబ్బులు ఇవ్వకపోతే చస్తానని బెదిరించి వెళ్లిపోయాడు. సాయంత్రం వరకు భర్త ఇంటికి రాకపోవడంతో కొడుకు తండ్రి కోసం వెతుకుతుండగా గోదావరి నది ఒడ్డున పురుగు మందు తాగి పడి ఉన్నాడు. వెంటనే భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ రాత్రి 11 గంటలకు మృతిచెందాడు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సింగరేణి అధికారులకు సమ్మె నోటీస్

కొత్తగూడెం సింగరేణి, మే 3: ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు కూడా పాల్గొంటారని సీఐటీయూ నాయకులు తెలిపారు. వారు శనివారం జీఎం (పర్సనల్) కిషన్‌కుమార్, ఐఆర్ జీఎం వరప్రసాద్, సత్యనారాయణలకు సమ్మె నోటీస్ ఇచ్చారు. మందా నర్సింహారావు, బి.మధు, విజయగిరి శ్రీనివాస్, గాజుల రాజారావు, వైవీ రావు, సూరం అయిలయ్య పాల్గొన్నారు.

చిన్న పిల్లలకు వ్యాక్సిన్ తప్పనిసరి

ఇల్లెందు రూరల్, మే 3: చిన్నారులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని కొమరారం పీహెచ్‌సీ డాక్టర్ లోహిత అన్నారు. మండలంలోని కొమరారం పంచాయతీ పోచారం గ్రామంలో వ్యాక్సిన్‌పై శనివారం అవగాహన కల్పించారు. వ్యాక్సిన్ వేయిస్తే వ్యాధులు సోకవని చెప్పారు.

'యువ వికాసం' ఇంటర్వ్యూలు

ఇల్లెందు, మే 3: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసిన ఇల్లెందు పట్టణంలోని ఎస్సీలకు స్థానిక మెప్మా కార్యాలయంలో శనివారం ఇంటర్వ్యూలు జరిగాయి. మొత్తం 450 మంది దరఖాస్తుదారులకుగాను 390 మంది హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

భద్రాచలం, మే 3: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారికి శనివారం ఆర్జిత సేవలో భాగంగా అర్చకులు స్వర్ణ తులసార్చన నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామివారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనాన్ని వైదిక సిబ్బంది నిర్వహించారు.

పర్ణశాల రాములవారికి పంచామృతాభిషేకం

అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

పర్ణశాల, మే 3: పునర్వసు నక్షత్రం సందర్భంగా పర్ణశాల సీతారామచంద్రస్వామివారికి అర్చకులు పంచామృతాలతో విశేష అభిషేకం, తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పునర్వసు నక్షత్ర కల్యాణ మహోత్సవాలను అర్చకులు సంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి అనీల్‌కుమార్, ఆలయ ఉపప్రధాన అర్చకులు అమరవాది శ్రీనివాస రామానుజన్, మదన్మోహనాచార్యులు, వెంకటాచార్యులు, వేద పండితులు నరసింహాచార్యులు పాల్గొన్నారు.

శ్రీరామదీక్షితుల శ్రీరామదీక్ష విరమణ

భద్రాచలం, మే 3: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం శ్రీరామదీక్షితులు శ్రీరామదీక్ష విరమణ జరిగింది. తొలుత బేడా మండపంలో ఉత్సవమూర్తుల వద్ద శ్రీరామదీక్షితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రస్వామి వారి చిత్రపటంతో భద్రగిరి ప్రదక్షిణ కొనసాగింది. దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్ శ్రీరామ పాదుకులను శిరస్సుపై పెట్టుకొని శ్రీరామదీక్షితులతో కలిసి పాదయాత్ర సాగింది. అనంతరం భద్రుని కోవెలలో దీక్ష విరమణ చేశారు. అనంతరం అన్నదాన సత్రంలో శ్రీరామదీక్షితులకు అన్నదానం నిర్వహించారు.

రామయ్యను దర్శించుకున్న సమాచార పౌరసంబంధాలశాఖ జేడీ

రామయ్య సన్నిధిలో జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్

భద్రాచలం, మే 3: భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్ కుటుంబసమేతంగా శనివారం దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ పర్యవేక్షకుడు సాయిబాబా, అర్చకులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. అనంతరం బలిపీఠం వద్ద పూజలు నిర్వహించి ఆలయంలోని ఉప ఆలయాలైన లక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను ఆయనకు అర్చకులు వివరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఆర్‌వో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు

భద్రాచలం, మే 5: యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, జిల్లా అథ్లెటిక్ సెక్రటరీ మహేందర్, జిల్లా కోచ్ నాగేంద్ర, భద్రాచలం కోచ్ గిరిప్రసాద్ చేతుల మీదుగా భద్రాచలంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలు ప్రతిఒక్కరికీ అవసరమని, వేసవి శిక్షణా కేంద్రాన్ని ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ అథ్లెటిక్ అయిన ఎస్‌కె.అమ్రిన్, బి.పృథ్వీ, పవన్, సంజయ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇన్‌చార్జ్ దుర్గారావు, పీఈటీ బాబూరావు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ వేసవి శిక్షణ ప్రారంభం

చుంచుపల్లి, మే 3: మండలంలోని త్రీ ఇంక్లైన్ క్రీడా మైదానంలో రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి శనివారం ప్రారంభించారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోచింగ్ క్యాంప్ ఇన్‌చార్జ్ కాశీ హుస్సేన్, గౌరవాధ్యక్షుడు నాగ సీతారాములు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ మహిధర్ తదితరులు పాల్గొన్నారు.

రామవరం, మే 3: స్థానిక జయశంకర్ క్రీడా మైదానంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి శనివారం ప్రారంభించారు. డీజీఎం (పర్సనల్) శివకేశవరావు, కార్మిక నాయకులు మల్లికార్జున్‌రావు, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, మే 3: మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ నాగ రాజుశేఖర